# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 295 | వరంగల్ | శనివారం, 29 ఆగస్టు 2026 | పేజీలు : 02


## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు



**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** మండలంలో పేకాట ఆడుతున్న అక్రమ స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. తిరుమలగిరి, పాలకుర్తి గ్రామాల్లో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న 9 మందిని ఎస్ఐ పవన్ కుమార్ అదుపులోకి తీసుకున్నారు. గోనే అశోక్ రెడ్డి, తాటికాయల జానీ, కటికంటి రాజు, గౌడగాని సుధాకర్, పులి యకయ్య, మహ్మద్ గౌస్ పాషా, కన్న యాకస్వామి, మానుపాటి సంపత్, కమ్మగాని పరశురాములు, దేవసాని సురేష్ అరెస్టు చేశామన్నారు. నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు రూ.53 వేలర్ నగదును ఎస్సై స్వాధీనం చేసుకున్నారు.

# ఉద్యానవన పంటలు లాభదాయకం

- **కూరగాయల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందాలి**
- **శివునిపల్లిలో పొలాలను సందర్శించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**పాలకుర్తి వాణి, స్టేషన్ఘన్‌పూర్ :** కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ, ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని, రైతులు అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండలం, శివునిపల్లి గ్రామానికి చెందిన రైతు పిట్టల రాజు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, దొండ, సొరకాయ, పొట్ల కాయ సాగును పరిశీలించారు. పందిళ్ల (Pandals) విధానంలో ఏర్పాటు చేసిన తోటను పర్యవేక్షించిన కలెక్టర్, తోట నిర్వహణ తీరు, పంట పెరుగుదల, నీటి వినియోగం, దిగుబడి అవకాశాలపై రైతుతో మాట్లాడి, వివరాలు తెలుసుకున్నారు. తోట ఎంతో చక్కగా నిర్వహిస్తున్నారని రైతును అభినందించిన కలెక్టర్, పంట మరింత ఆరోగ్యంగా ఎదగాలంటే పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి, కలుపు నియంత్రణ చేపట్టాలని సూచించారు. నీటి నిర్వహణ, పందిళ్ల నిర్వహణ, పంట సంరక్షణ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా రైతును పంట సాగు విస్తీర్ణం, పెట్టుబడి వ్యయం, నీటి వనరు, ప్రభుత్వ సబ్సిడీ లబ్ధి, దిగుబడి, మార్కెటింగ్, తదితర అంశాలపై ఆరా తీశారు. అలాగే ఎన్ని ఎకరాల్లో ఈ కూరగాయల పంటలను వేశారు? అని రైతును అడుగగా, పొట్లకాయ సాగు రెండు ఎకరాల్లో వేశామని, సొరకాయ సాగు ఒక ఎకరంలో వేశామని, దొండ కాయ సాగు అర ఎకరంలో వేశామని రైతు, కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా పండిన కూరగాయలను ఎక్కడ విక్రయిస్తున్నారు? ఏ మార్కెట్లకు తరలిస్తున్నారు? ధరలు ఎలా ఉన్నాయి? అనే విషయాలపై కూడా సమగ్రంగా చర్చించారు. అనంతరం పొలంలో ఉన్న పత్తి పంటను కూడా పరిశీలించిన కలెక్టర్, పంట ఆరోగ్యం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. పంటల వైవిధ్యీకరణతో పాటు ఉద్యానవన పంటల సాగు రైతులకు మెరుగైన ఆదాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఉద్యానవన శాఖ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..



9866366702, 9963261745





# రక్షాబంధన్ వేడుకలు

**పాలకుర్తి పాలకుర్తి టౌన్: రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లె తమ్ముడు అక్క తో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి రాఖీలు కట్టుకున్నారు. మిఠాయిలు తినిపించుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పకున్నారు. ఈ పల్లెలో చూసినా పండుగ వాతావరణం ఉట్టి పడింది.**









## పెంపుడు గోవులకు రాఖీ..

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వినూత్నంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. దేవగిరి భార్గవి అనే మహిళ తన పెంపుడు గోవులకు రాఖీలు కట్టి పండుగ చేసుకుంది. అంతేకాక అర్చకుల వేదమంత్రాల మధ్య గోవులకు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులకు తిలకం దిద్ది.. రాఖీలు కట్టి దీప హారతి ఇచ్చారు. స్వీట్లకు బదులుగా అరటిపండ్లు, ఆకుకూరలతో గోవులకు విందు తినిపించారు. ఈ వినూత్న ఆచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341